ఈనాడు
epaper.eenadu.net



బేగంపేట మెట్రో రైలు భవన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

# త్వరలో ప్రభుత్వానికి మెట్రో-2 డీపీఆర్

ఈనాడు, హైదరాబాద్: మెట్రోరైలు రెండోదశ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను(డీపీఆర్) రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం త్వరలో సమర్పించనున్నట్లు హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఆమోదం అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన ప్రణాళికల్లో మెట్రో రెండోదశ ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. బేగంపేటలోని మెట్రోరైలు భవన్‌లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు.